


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 23 జూలై 2025 పేజీలు 10


### కూకట్‌పల్లి అభివృద్ధికి పైసా నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

# భూములు అమ్మేస్తారా?



**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయల స్థలాలను అమ్మిన రేవంత్ సర్కార్ కూకట్ పల్లి అభివృధికి పైసానిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్మేస్తారా? అంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్ లోని వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న అనంతరం అక్కడ ఆనుకుని ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిన నేపథ్యంలో అక్కడ నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలకు సంఘీభావం ప్రకటించి అనంతరం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ భూములను అమ్మకానికి

మిగతా 2లో

### శేరిలింగంపల్లిలో వైభవంగా

## ఫలహారం బండి ఊరేగింపు

**పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆషాఢ బోనాల ఉత్సవాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మియాపూర్ లో ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ లో బోనాల ఉత్సవాలలో భాగంగా వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో,మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో బోనాల ఉత్సవాల్లో భాగంగా సహదేవ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో

మిగతా 2లో




### సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో

# మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం







మాదాపూర్,మేజర్ న్యూస్ :సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ప్రిస్టైన్ ఐ విజన్ ఫౌండేషన్ సంయుక్తంగా బుధవారం సైబరాబాద్ కార్యాలయంలో ఉచిత వైద్య ఆరోగ్య పరిశీలన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నెల 22 నుండి 25 వరకు సైబరాబాద్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన 685 మంది సిబ్బంది కోసం నిర్వహించనున్నారు. ఉదయం 7:00 గంటల నుంచి 9:00 గంటల మధ్య రక్త నమూనాలను సేకరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ శిబిరంలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలలో ఎత్తు, బరువు, బిఎంఐ, బీపీ, రక్త పరీక్షలు %-% డయాబెటిస్, ఎఫ్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ టెస్టులు (T3, T4, TSH), HbA1c, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలు నిర్వహిస్తారు. కంటికి సంబంధించిన పరీక్షలు, %జూణ (జశీతీశీఖుతీఎ చాతీవతీఎ ఐఱంఘుంవ%) స్క్రీనింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వారికి మందులు సూచిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) డా. గజరావు భూపాల్, ఐపీఎస్., శిబిరాన్ని సందర్శించి, ఆర్గనైజర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్యఅతిథులు సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ %వాష్ట్రుఎవవతీ, జూఔ% ఏడీసీపీ హనుమంత రావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నావేద్ ఆలమ్ ఖాన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ ఎస్‌సీఎస్‌సీ హెల్త్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ డా. చిన్నబాబు, ఎస్‌సీఎస్‌సీ హెల్త్ మేనేజర్ ప్రవీణ్ ఉమ్మడి, ప్రిస్టిన్ ఐ విజన్ ఫౌండేషన్ చైర్మన్ డా. జగదీష్ రెడ్డి నేతృత్వంలోని బృందాలు పాల్గొన్నారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు MTO-I ప్రశాంత్ బాబు, MTO-II వీరలింగం, సైబరాబాద్ వైద్యులు డా. సుకుమార్, డా. సరిత, ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం పైసా ఇవ్వకుండా వేలకోట్ల రూపాయల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలంపై కెపిహెచ్బి కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతీసారి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని స్థలాలకు వేలం పాట నిర్వహిస్తూ భూములను అమ్ముకుంటున్నదని ఎద్దేవా చేశారు. 1400 ఎకరాలలో ఏర్పాటైన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు స్థలంలో 10 శాతం భూమిని ప్రజల వినియోగార్థం కేటాయించటం జరిగిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి భూములను సైతం వేలం వేస్తున్నదని మండిపడ్డారు. అదేవిధంగా మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డు ఉండగా, హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం తమ ప్లాన్ లో 40 ఫీట్లు రోడ్డు చూపిస్తూ మిగిలిన స్థలాన్ని వేలం వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూములను వేలం వేసిందని, కానీ ఈ 18 నెలల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి 18 పైసలు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ బోర్డు స్థలాలను వేలం వేయటం కాకుండా వాటిని పరిరక్షించి వాటిలో పార్కులు ఏర్పాటు ప్రజలకు ఉపయోగ పడేలా చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజులలో సుమారు 5 వేల కోట్ల రూపాయల విలువైన హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయనున్నదని, ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని ఆ భూములను ప్రజల అవసరం కోసం వినియోగిలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. అంతకు ముందు హౌసింగ్ బోర్డులోని విఘ్నేశ్వర ఆలయంకు ఆనుకుని పక్కనే వున్న హౌసింగ్ బోర్డు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష బాబు రావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## టాటా ఆధ్వర్యంలో అమెరికాలో ఘనంగా బోనాలు-అల్కె బల్కె జాతర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: అమెరికా వ్యాప్తంగా తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టి ఏ టి ఏ) ఆధ్వర్యంలో ఆశాఢం మాసం సందర్భంగా బోనాలూ %-% అల్కె బల్కె జాతర కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సంస్కృతిక మహోత్సవాలకు టిటిఏ వ్యవస్థాపకులు డా. పైల్ల మల్లా రెడ్డి, టిటిఏ చైర్మన్ డా. విజయపాల్ రెడ్డి, టిటిఏ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది, టిటిఏ బృందం, సభ్యులంతా సమన్వయంతో స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించారు. ఈ కార్యక్రమాలు న్యూయార్క్, ఇండియానాపోలిస్, షార్లెట్, న్యూజెర్సీ, అట్లాంటా, సియాటిల్, డల్లాస్, ఫిలడెల్ఫియా, పోర్ట్‌ల్యాండ్ వంటి పలు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి%-% సంప్రదాయాన్ని అద్భుతంగా ప్రతిబింబించాయి. అమెరికాలోని ప్రతి రాష్టంలో బోనాలు%-% అల్కె బల్కె జాతర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర టిటిప నాయకత్వాలను టిటిప వ్యవస్థాపకులు డా. పైల్ల మల్లారెడ్డి, అధ్యక్షులు నవీన్‌రెడ్డి మల్లిపెద్ది అభినందించారు. టిటిఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ / బోనాలూ అడ్వైజర్ కవితా రెడ్డి, జనరల్ సెక్రటరీ శివ రెడ్డి కొల్లా, నర్సింహ పెరుక, వెబ్ కమిటీ చైర్ నరేంద్ర రెడ్డి యారవ, మీడియా డైరెక్టర్ దీపికా రెడ్డి నల్లా లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాలోని ప్రతి తెలంగాణవాసి, తెలుగువాళ్ళంతా గర్వించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

### శేరిలింగంపల్లిలో వైభవంగా

# ఫలహారం బండి ఊరేగింపు



**మొదటి పేజి తరువాయి :**ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై పలహార బండిని ప్రారంభించారు. ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు, వివిధ వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు,నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగని అన్నారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లి అభివృద్ధికి పైసా నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

## భూములు అమ్మేస్తారా?

**మొదటి పేజి తరువాయి :**కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటుందని, 5వేల కోట్ల విలువ చేసే హౌసింగ్ బోర్డ్ భూములను అమ్మడానికి రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం హయంలో కూకట్ పల్లిలో ఎక్కడైనా గజం భూమి అమ్మినారా అని అన్నారు. మాజీమంత్రి కేటీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృధి చేశారు అని గుర్తు చేశారు. ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు, మంచినీటి పైపు లైన్లు, డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా 18 నెలల్లో 18 రూపాయల అభివృధి చేయలేదు అని ఎద్దేవా చేశారు. హౌసింగ్ బోర్డ్ స్థలలలో వేలం పాట పేరిట ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. 100 ఫీట్ల రోడ్లు చూపెట్టి హౌసింగ్ బోర్డ్ అధికారులు వేలం ఏర్పాటు చేశారని, స్థలాన్ని చూస్తే 40 ఫీట్ల రోడ్లు చూపెడుతున్నారని తెలిపారు. వేలంలో కొన్నవారు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబూరావు, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్ట్రీట్ వెండర్స్ సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆనంద్‌నగర్ చౌరస్తా మత్తుగూడ కాలనీ రోడ్డు లో స్ట్రీట్ వెండర్స్ తమ చిరు వ్యాపారం నడుపుకుంటుంటే జిహెచ్ఎమ్‌సి అధికారులు, రాజీవ్ స్వగృహ నివాసితులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్ట్రీట్ వెండర్ల పనులకు విఘాతం కల్పిస్తు షాపులను ధ్వంసం చేస్తున్నారని ఈ విషయంపై దృష్టి సారించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు జిహెచ్ఎమ్‌సి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్, హయత్‌నగర్ డిప్యూటీ కమీషనర్‌కు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారులకు కార్మికులకు న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. జిహెచ్ఎమ్‌సి నుండి చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చిరు వ్యాపారులకు ఆర్దిక సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి వీరయ్య, నాయకులు ఎరుపుల యాదయ్య, కొత్త సైదులు, సురేష్‌రావు, బుట్టా కృష్ణ, ఎం. లావణ్య, అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా ఫలహారం బండ్ల ఊరేగింపు

- ఘనంగా ముగిసిన మల్కాజిగిరి బోనాల ఉత్సవాలు
- ఆత్మీయత, స్నేహం, సోదరభావన పెంపునకు
- ఉత్సవాలు దోహదం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగిన బోనాలు ఉత్సవాలు సోమవారం రాత్రి శోభాయమానంగా కొనసాగిన ఘట్టాలు ఊరేగింపు కార్యక్రమం తో ముగిసాయి. సంఘసేవకుడు మండలి చిన్నయాదవ్ ఆధ్వ ర్యంలో మల్కాజిగిరిలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి, సంఘసేవకులు మండలి రాధా కృష్ణ, ఎంబీసీ కార్పొరే షన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ హజ రైనారు. వీరిని ఉత్సవ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి,సంప్రదాయాలను మరింత వెలుగులోకి తీసుకుని వస్తాయని తెలిపారు. ఉత్సవా లను కలిసి జరుపుకోవడం వల్ల మనలో ఆత్మీయత, స్నేహం, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల ఉత్సవాలకు ప్రపంచ వ్యా ప్తంగా గుర్తింపు లభించిందంటే ఆ గొప్పతనం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలోని 10 ఏళ్ళ టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి అన్నారు. మతసామ రస్యతను ప్రతిబింబించే బోనాల జాతరను మల్కాజిగిరిలో ఇంత ఘనంగా నిర్వహిం చిన నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, వీరేశంయాదవ్, జి కే హనుమంతురావు, మేకల రాముయాదవ్, అమీనుద్దీన్, భాగ్యానంద్ రా వు, వంశీ ముది రాజ్, ఆదినారాయణ, దుంబాల సత్తయ్య, గౌలీకర్ శైలేంధర్ , బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్, బాలస్వామి, రాందాసు నాగరాజు, మధన్ మూర్తి,



ఉపేందర్, శ్రీనివాస్ గౌడ్, బైరు అనిల్, మధుసూదన్ రెడ్డి,నవీన్ యాదవ్, నరేష్, మహేందర్, బద్దం హేమంత్ రెడ్డి, అరుణ్, సాయిగౌడ్, సుమన్ గౌడ్, మురళి అధిక సంఖ్యలో యువకులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు

## టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలి : భిక్షపతి యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కమ్యూనిటీ హాల్, వివిధ క్రీడా ప్రాంగణాల ప్రస్తుత టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మంగళవారం నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ని కలిసి కోరారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కమ్యూనిటీ హాల్, వివిధ క్రీడా ప్రాంగణాల అయినా టెన్నిస్ కోర్ట టెండర్ల ఇష్టారీతిగా రద్దు చేస్తూ రాజకీయ నాయకుల ప్రోత్బలంతోను, ఇతర కారణాల వలన కొంతమందికి మాత్రమే అటెండర్ లో పాల్గొనే అవకాశం లభించడం వారికి మాత్రమే ఆ టెండర్లు దక్కడం జరుగుతుందని అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ పనుల గురించి పిలిచే టెండర్లు కొంతమందికి మాత్రమే సంబంధిత టెండర్ల విషయం తెలుస్తుందని ఇంకా కొంతమంది అయితే దొడ్డి దారిన పనులను కేటాయిస్తున్నారని బాహాటంగానే ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. అలాంటి ఆరోపణలు నిజం కాదని, ప్రస్తుతం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న వివిధ టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కమ్యూనిటీ హాల్లో క్రీడా ప్రాంగణాల టెండర్ల తో పాటుగా కార్పొరేషన్ పరిధిలో జరిపే వివిధ పనులను ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మొన్న కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్ల పైన నీరు నిలవడం ద్వారా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులను, నాలా క్లీనింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే నిజాంపేటలోని వివిధ కాలనీలలో కుక్కలు, దోమల సమస్య విపరీతంగా ఉందని నిజాంపేటలోని మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపాలని కమిషనర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, నిజాంపేట సెక్రెటరీ కౌశిక్ నాయుడు, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్, సీనియర్ నాయకులు విజయ్ వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలై బలై కార్యక్రమానికి పలువురు నాయకులను ఆహ్వానించిన కాంతారావు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న అలై బలై కార్యక్రమానికి మాధవరం కాంతారావు పలువురు నాయకులను ఆహ్వానించారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనారిటీల వర్గీకరణ కోసం, అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన, పీడిత వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను కూకట్ పల్లి బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, శేర్లింగంపల్లి నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు పుట్ట శివశంకర్, బిసి సంఘ నాయకులు వెంకట నరసింహ రావు, నాగమల్లేశ్వర రావు, టైలర్ మల్లేష్. కే.రాఘవేంద్ర చారి తదితరు బీసీ నాయకులు అందరిని తీసుకొని రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు కులాల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనారిటీ సోదర, సోదరీమణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలియజేశారు.

## పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్చాలి!!




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః జైభీం మహాసేన ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్సమావేశం జరిగింది. భారత రాజ్యాంగాన్ని కేరళ ప్రభుత్వం 6వ తరగతి నుండి 10తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టుగా పాఠ్యాంశాల్లో చేర్చినట్లుగా తెలుగు రాష్ట్రాల్లో కూడా చేర్చాలనే డిమాండ్తో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. భరత్భూషణ్,ఎం.అంజన్న, జీ.అశోక్, ఎం.నాగేశ్వరరావు, సిద్దేశ్వర్, పసునూరి రవీందర్, మాస్టర్జీ,నర్సింహ్మా తదితర దళిత నేతలు పాల్గొన్నారు.

# ఆహ్వానం పాలపర్తి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యా రాణి హరియాన రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని రాంనగర్ లోని వారి కార్యాలయంలో పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా సత్కరించారు. తాము నిర్వహించబోయే సాంస్కృతిక కార్యక్రమాలకు తప్పక హాజరు అవుతానని దత్తాత్రేయ అన్నరని ,ఈ మాట తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చినదని సంధ్యారాణి అన్నారు. ఈ సత్కార కార్యక్రమం లో జర్నలిస్ట్ నాగార్జున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువ నాయకుడు రాహుల్ పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ యువ నాయకుడు రాహుల్ పటేల్ ఆధ్వ ర్యంలో బోనాల సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతి థులుగా మాజీ కార్పొ రేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, నాయకులు దినేష్ చౌదరి, వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా ఇతర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## మొహర్రం-బోనాల పండుగలు ప్రశాంతంగా ముగిసినందుకు నగర పోలీస్ కమిషనర్కు ధన్యవాదాలు-త్రిమూర్తి పిళ్లెయ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జంట నగరంలో మొహర్రం,బోనాల పండుగలు ప్రశాంత వాతావరణంలో ముగిసిపోయి,మరోసారి నగరం మతసామరస్యానికి మారుపేరుగా నిలిచేందుకు ఎంతో కృషి చేసిన నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్,నగర పోలీసు బలగాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జంతు ప్రేమికుడు, ప్రముఖ సంఘ సేవకుడు, వికలాంగులు త్రిమూర్తి పిళ్లెయ్ తెలిపారు. మంగళవారం ఆయన నాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్రిమూర్తి పిళ్లెయ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరం భిన్న మతాలకు,విభిన్న కులాలకు నిలయంగా ఉండడం,ఇరు మతాల పండుగలుకూడ ప్రశాంత వాతావరణంలో ముగియడంలోకూడ అటు నగర పోలీసులు ఇటు ఇరు మతాలకు చెందిన ప్రజలు కల్సిమెలిసి,పండుగలు జరుపుకుని,మరోసారి మతసామరస్యాన్ని చాటిచెప్పడం ఎంతో అభినందనీయమన్నారు. మొహర్రం,బోనాల పండుగలు ప్రశాంత వాతావరణంలో ముగియడంలో నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్గారికి,నగర పోలీసు అధికారులకు,పోలీసులకు,వివిధ అదనపు పోలీసు బలగాలకు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు త్రిమూర్తి పిళ్లెయ్ తెలిపారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
23 జూలై 2025

# బోవర్, వైఎస్‌యూ భాగస్వామ్యంతో యూజిసికి అనుబంధ బీబీఏ కోర్సు ప్రారంభం




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ దేశంలో యువతకు వ్యవస్థాపకత ఆధారిత విద్యను అందించాలనే దృక్పథంతో, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణ, పరిశ్రమ అనుభవం, ప్రామాణిక విద్యా విధానాలను సమన్వయం చేస్తూ తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి మూడు సంవత్సరాల యూజిసికి అనుబంధ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రోగ్రామ్‌గా వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలపై బీబీఏ కోర్సును ప్రారంభించేందుకు అవగాహన ఒప్పందం చేసుకొని, ఈ కోర్సు ద్వారా యువ భారతీయుల్లో నూతన ఆలోచనలు, వ్యాపార దృష్టికోణం, పరిశ్రమలకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్వహణ నైపుణ్యాలు, స్టార్టప్ నిర్మాణ అనుభవం, మెంటర్‌షిప్ వంటి అంశాలను సమగ్రంగా బోధించడమే లక్ష్యంగా పెట్టుకొని, విద్య అనేది కేవలం పాఠశాల గదుల్లో మాత్రమే కాక, వాస్తవ ప్రపంచంలో జీవించగల సామర్థ్యాన్ని పెంపొందించాలి అనే దృక్పథంతో బోవర్ ఈ కోర్సును రూపొందించిందని తెలియజేస్తూ, హైదరాబాద్‌లో జరిగిన ఈ మైలురాయి కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు, విధాన రూపకర్తలు, వ్యాపార వేత్తలు, తల్లిదండ్రులు, యువ విద్యార్థులు పాల్గొని, బోవర్ అనుసరిస్తున్న దృక్పథాన్ని అభినందించగా, బోవర్ వ్యవస్థాపకుడు పవన్ అల్లెనా యువతకు వ్యవస్థాపక విద్యను ప్రజాస్వామ్యంగా అందించాలనే సంకల్పాన్ని వివరించగా, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మాజీ డీన్ అజిత్ రంగ్నేకర్, టి-హబ్ మాజీ సీఈఓ శ్రీనివాస్ రావు మహంకాళి, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో సీనియర్ అధికారి మరియు యంగ్ స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్. సుబ్బారావులు కీలక వ్యాఖ్యలు చేస్తూ, బోవర్ తీసుకున్న దిశ భారతదేశంలో విద్యావ్యవస్థను శాశ్వతంగా మార్చే సామర్థ్యం కలిగి ఉందని స్పష్టంచేశారు. ఈ కోర్సు వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులు, పరిశ్రమల సహకారం, అంతర్జాతీయ నెట్‌వర్క్, స్టార్టప్ ప్రాక్టీస్, మాస్టర్‌క్లాస్‌లు, అవగాహన కార్యక్రమాల ద్వారా యువతలో స్వతంత్ర ఆలోచన, వ్యాపార పట్ల ఆసక్తి, నాయకత్వ నైపుణ్యాలు పెంచేలా రూపొందించబడి, వ్యవస్థాపకతను ఒక విద్యారంగ ఉద్యమంగా తీర్చిదిద్దే దిశగా బోవర్ ఈ అనుబంధంతో ముందుకు సాగుతుందని ఈ కార్యక్రమం ద్వారా బహిర్గతమైంది.

# దూలపల్లి ఫంక్షన్ హాల్ 2025-2026 సం" నిర్వహణకు బహిరంగ వేలం

## -కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డి

కొంపల్లి, మేజర్ న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి దూలపల్లి ఫంక్షన్ హాల్ నిర్వహణ ఆగష్టు 2025 నుండి జూలై 2026 వరకు రుసుము వసూలు కోసం బహిరంగ వేలం ప్రక్రియ జరుగుతుందని కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 28.07.2025 సోమవారం ఉదయం 11 గంటలకు కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఈ బహిరంగ వేలం ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, దూలపల్లి ఫంక్షన్ హాల్ బుకింగ్ కోసం రుసుము వసూలుకు రూ. 1,00,000/- డిపాజిట్, సాల్వెన్సీ సర్టిఫికేట్ కు రూ. 5,00,000/- ధరావత్ సొమ్మును కమిషనర్, కొంపల్లి మున్సిపాలిటీ పేరిట ఏదేని బ్యాంక్ ద్వారా తీయబడిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలని కమిషనర్ తెలిపారు. తేదీ 26.07.2025 శనివారం సాయంత్రం 5 గంటలలోపు కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించాలని తెలిపారు. పై వేలంలో పాల్గొనదల్చిన వారు




కార్యాలయమునకు ఎటువంటి పన్నులు అనగా ఇంటి పన్ను, నల్లా పన్ను, లైసెన్స్ ఫీజులు మొదలగునవి బకాయిలు లేనట్లు రశీదులు జతపర్చాలని తెలిపారు. తేదీ. 20.07.2025 నుండి తేదీ 26.07.2025 వరకు కార్యాలయ పనివేళల్లో దరఖాస్తు రుసుము రూ. 5,000/- చెల్లించి ఫారమును పొందాలని కమిషనర్ కృష్ణా రెడ్డి సూచించారు. మిగతా వివరాలకు కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# మల్కాజిగిరి ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బోనాల ఉత్సవాలలో భాగంగా మంగళవారం మల్కాజిగిరి పరిధిలోని పలు దేవాలయాలు వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాజిగిరి సఫిల్ గూడ కట్టమైసమ్మ దేవాలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యం లో భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద పంపి ణీ చేశారు. ఈ

## ఆలయాల చెంత అన్నప్రసాద పంపిణీ

కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజ లందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆమె దయతో ప్రజలు అందరూ అష్టైశ్వర్యా లతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌలీకర్ ఆనంద్,బీజేపీ జిల్లా ఉప కోశాధికారి జీడీ బాలచందర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొమ్మాటి సంతోష్ కుమా ర్ , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **మౌలాలిలో...**మౌలాలి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ నల్లపోచమ్మ, ఎర్ర పోచమ్మ దేవాలయంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు వంశీ ముదిరాజ్, దుర్గేష్, బాలస్వామి, రాందాసు నాగరాజు, మదన్ మూర్తి తదిత రులు హాజరై భక్తులకు అన్నదానం చేశారు

# టీచర్స్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో వర్షపు నీరు రోడ్లపై చేరి నీరు నిల్వ ఉంటుందని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని, కాలనీలో కొంత మేర రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని, వీధి దీపాలు పెట్టించాలని కాలనీ సభ్యులు కార్పోరేటర్ ను కోరారు. కాలనీ వాసుల సమస్యలు విన్న అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రాదాన్యతా క్రమంలో దశల వారిగా



పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, ప్రతాప్, సుధాకర్‌రావు, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, దయాకర్‌రెడ్డి, నరేందర్, శ్యామ్ సుందర్‌రెడ్డి, యాదయ్య, వీరేష్‌గౌడ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారికి పూజలు



నగర కేంద్ర గ్రంథాలయం లో జరిగిన బోనాల పండుగలో సంస్థ ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు పాల్గొని పూజలు నిర్వహించారు. 4నెలలుగా జీతాలు లేవని ప్రతి నెల జీతం అందేలా సంస్థ చర్యలు తీసుకువాలని వారు తెలిపారు.రేణుకా ఎల్లమ్మ అమ్మవారి దీవెనలు ఉద్యోగులు రీడర్స్ పై ఉండాలని వారు అమ్మవారిని ప్రార్థించారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# సామాజిక సేవకురాలు తిప్పని శైలజకు డాక్టరేట్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రముఖ సామాజిక సేవకురాలు, రక్త దాత, బ్లడ్ అండ్ ఆర్గాన్ డోనర్ సొసైటీ సభ్యురాలు తిప్పని శైలజ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఓరియంటల్ తెలుగు విభాగం డా. సి.హెచ్. వెంకటరెడ్డి పాలమూరు విశ్వవిద్యాలయం



వారి పర్యవేక్షణలో శైలజ, కసిరెడ్డి సాహిత్యంలో జాతీయ వాదం - ఒక సమగ్ర పరిశీలన అనే పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. దీనికి ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ను ప్రధానం చేసింది. విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఓరియంటల్ తెలుగు విభాగం డీన్ డా. రాజరత్నం, తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రిన్సిపాల్ డా. సిల్మనాయక్, ఓరియంటల్ విభాగం బి.ఓ.ఎస్ చైర్మన్ డా. ప్రేమ్ కుమార్, డా. లలిత, కుటుంబ సభ్యులు, మిత్రులు పి.హెచ్.డి పొందిన శైలజను అభినందించారు.

# ఇంద్రవర్ధన్ గౌడ్ నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రచారం

## న్యాయవాదుల మద్దతు కోసం విస్తృత ప్రచారం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: న్యాయవాదుల సహకార సంఘం డైరెక్టర్ పదవికి త్వరలో జరిగే ఎన్నికల్లో రంగారెడ్డి కోర్టు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఇంద్రవర్ధన్ గౌడ్ మంగళవారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రచారం నిర్వహించారు. తనకు ఓటు వేసి విజయం సాధించేందుకు సహకరించాలని న్యాయవాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు.తన సహచరులతో కలిసి న్యాయవాదులను ప్రత్యక్షంగా కలుసుకుని మద్దతు కోరిన ఇంద్రవర్ధన్ గౌడ్, న్యాయవాదుల సంక్షేమం, అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో చింతల క్రిష్ణ ,దర్శన్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల నుంచి మంచి స్పందన లభించిందని ఇంద్ర వర్ధన్ గౌడ్ తెలిపారు.

# మైనంపల్లిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వ్యాఖ్యలు సరికాదు



**- మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి**

కొంపల్లి, మేజర్‌న్యూస్: మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావుపై బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేసిన వ్యాఖ్యలు సరికాదని, తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ జడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల మైనంపల్లిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా మంగళవారం గండిమైసమ్మలోని తన కార్యాలయంలో బొంగునూరి ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మైనంపల్లి బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ రాజులు ఆయన సహాయం పొందారని, ఇప్పుడు ఆయననే విమర్శించే స్థాయికి ఎదగడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ బలోపేతానికి మైనంపల్లి ఎంతో కృషి చేశారని, మైనంపల్లి మంచితనం కలిగిన, అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని, ఇప్పటికీ బీఆర్ఎస్ నుండి పలువురు నేతలు వచ్చి వారి పనులు చేయించుకుంటారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 2 లక్షల రుణమాఫీలో భాగంగా ఏకకాలంలో రూ. 22 వేల కోట్లు రుణమాఫీ చేశారని, ఇది కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఘనత అన్నారు. ఇవేకాకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, అహర్నిశలు పాటుపడుతున్నారని, కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బొంగునూరి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడే తీరు సరిగా లేదని, బాధ్యత గల పదవుల్లో ఉన్నప్పుడు హుందాగా మాట్లాడటం నేర్చుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులకు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. 14 ఏళ్ల ఉద్యమం చేశానని చెప్పుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కేవలం తన కుటుంబ సభ్యులకే పదవులు తీసుకున్నారని, ఉద్యమంలో నిస్వార్థంగా పనిచేసిన ఎవ్వరినీ పట్టించుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్వార్థ రాజకీయాలు, కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కనీసం ఎవరికీ డబుల్ బెడ్ రూంలు ఇప్పించలేకపోయారని, కేవలం తన అనుచరులకు మాత్రమే ఇళ్లు వచ్చేట్లు చేశారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. పత్రికా విలేకరుల సమావేశంలో శంభీపురం శంకర్, మాజీ సర్పంచ్ యాది రెడ్డి, తలారి యాదగిరి, తులసి రెడ్డి, కొత్త గూడెం యాదగిరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 26న అన్విత రాణి కూచిపూడి నాట్య రంగ ప్రవేశం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22: అమెరికాలో స్థిరపడ్డ ప్రఖ్యాత నాట్య గురువు విజయమూరి సుజాత శిష్యురాలు అన్విత రాణి కూచిపూడి నాట్య రంగప్రవేశం ఈనెల 26 వ తేదీన రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆఫ్ డాన్స్ (సెయింట్ లూయిస్,అమెరికా) ప్రతినిధి పత్రికా విలేకరులకు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, ప్రముఖ నటి జయప్రద, నటి లయ ,తిరుమల గ్రూప్ నంగనూరి చంద్ర శేఖర్ పాల్గొంటారని తెలిపారు.

# ఘనంగా పటాన్‌చెరులో భక్తిశ్రద్ధలతో బోనాల జాతర





చందానగర్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు పట్టణంలోని ముదిరాజ్ బస్తీలో ఉన్న శ్రీ పోచమ్మ ఆలయంలో ఆషాఢ మాస బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రంలా మారింది. ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ఏర్పాట్లన్నీ సమర్థవంతంగా నిర్వహించగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రముఖులు, రాజకీయ నాయకులు అమ్మవారికి ప్రత్యేక బోనాలను సమర్పించారు. ఆలయ పరిసర ప్రాంతాన్ని విద్యుత్తు దీపాలతో దారి పొడవున శోభాయమానంగా అలంకరించారు. గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలు, సంప్రదాయ కళలతో జాతర శోభ మరింత పెరిగింది. ఈ సందర్భంగా యువ పెన్సిల్ ఆర్టిస్టులు చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ తమ్ముళ్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించి బోనం సమర్పించారు. సనాతన ధర్మం అన్నిమతాలకు మూలమని, బోనాల వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను సమగ్రంగా ప్రతిబింబిస్తాయని వారు అన్నారు. తెలంగాణ భక్తిశ్రద్ధల ఆలయంగా వెలుగొందిన పటాన్‌చెరులో బోనాల జాతర ఘనంగా ముగియగా, భక్తుల సంఖ్యను చూస్తే ప్రాంతీయ దేవాలయాల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం మరింత బలపడుతోందని స్పష్టమవుతోంది.

# తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మిస్టర్ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వాహకులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. మహామన మదన్మోహన్ మాల్వి 1928లో భారత దేశంలోని పేద వెనుకబడిన పిల్లలకు స్కౌటింగ్ అర్హత కల్పించాలని సంకల్పంతో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రారంభించారు. అప్పట్లో అది ఒక సాధారణ సంఘంగా కొనసాగుతున్నా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంఘంగా అభివృద్ధి చెందింది. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ సంస్థలు మిస్టర్ బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్ అనే కీలక పదవికి నియమితులయ్యారు. ఈ నియామకంతో ఆయనకు తూర్పు తీర రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు అప్పగించబడ్డాయి. తన దీర్ఘ అనుభవం పరిపక్వతతో మిస్టర్ బద్రీనాథ్ స్కౌటింగ్ ఉద్యమానికి కొత్త ఊపును తీసుకు వస్తారని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతాలలో యువత సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనేలా ఆయన ప్రణాళికలు రూపొందించనున్నారని తెలియజేశారు. ఆయన నాయకత్వంలో హిందుస్థాన్ స్కౌటింగ్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

సంఘం యొక్క పరిపాలన వ్యవహారాల్లో స్టేట్ చీఫ్ కమిషనర్ గా డాక్టర్ ప్రవీణ్, రాష్ట్ర సెక్రటరీగా

డాక్టర్ సురేష్ ను అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇద్దరూ తమ అనుభవంతో సంస్థకు మరింత బలాన్ని చేకూర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేంద్రస్థాయిని ప్రతినిధించే బాధ్యతలతో మిస్టర్ మహేందర్ నాయక్ ని నోడల్ అధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తన గత అనుభవం సంకల్పం సమర్థతను పరిగణలోకి తీసుకొని ఈ పదవికి ఎంపిక చేశారు. ముందున్న కార్యక్రమాల సమన్వయం, కేంద్ర ప్రాంతీయ విభాగాల మధ్య సమర్థవంతమైన సమాచార ప్రవాహం పర్యవేక్షణ బాధ్యతలు ఈ నూతన నియామకంతో మరింత బలపడనున్నాయి.



# మన సంస్కృతిలోనే సూక్ష్మాలు : ప్రొఫెసర్ డి.బి. రామాచారి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ ఇతిహాసం, సంస్కృతి-సంప్రదాయాలలోనే బోలెడన్ని సూక్ష్మాలు ఉన్నాయని, వాటిని నిశితంగా ఆకళింపు చేసుకుని అత్యాధునిక పరిశోధనలో వినియోగించుకోవాలని హైదరాబాద్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రముఖ రసాయన శాస్త్రవేత్త ప్రొఫెసర్ దేవలపల్లి బి. రామాచారి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'స్వామినాథన్ కీటోన్ల ఉత్ప్రేరక అసమాన సంశ్లేషణ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఉత్ప్రేరక, సేంద్రీయ సంశ్లేషణ రంగంలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రొఫెసర్ రామాచారి, తన ప్రయోగశాల, తన విద్యార్థులు చేపట్టిన ముఖ్యమైన పరిశోధన ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూమిపై జీవం ఉన్నంత కాలం, సేంద్రీయ రసాయన శాస్త్రం (ఆర్గానిక్ కెమిస్ట్రీ) కీలకంగా ఉంటుందంటూ, శాస్త్రీయ పురోగతిలో దాని ప్రాథమిక పాత్రను విడమరిచి చెప్పారు. స్వామినాథన్ కీటోన్స్ యొక్క చారిత్రక, శాస్త్రీయ అంశాలను పరిశీలిస్తూ, ఆయన తొలిసారిగా 1966లో బైసైక్లో అండెకేన్ అస్థిపంజరాలను ఎలా కనుగొన్నారో డాక్టర్ రామాచారి వివరించారు. ఇప్పుడు స్వామినాథన్ కీటోన్స్ అని విస్తృతంగా పిలువబడే ఈ నిర్మాణాలు వివిధ ఆల్కలాయిడ్ల సంశ్లేషణకు కీలకమైన సింథాన్లుగా పనిచేస్తాయన్నారు. ఆధునిక రసాయన పరిశోధనలో వాటి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ కీటోన్ల నిర్ధారణ, నియంత్రిత ఉత్ప్రేరక అసమాన సంశ్లేషణను విపులీకరించారు. భారతీయ ఇతిహాసం మహాభారతం నుంచి ఒక ఆకర్షణీయమైన సారూప్యతను ఉపయోగించి, యాన్యులేషన్ ద్వారా థియాబిసైక్లో నోనేన్ల అసమాన సంశ్లేషణను డాక్టర్ రామాచారి విడమరచి చెప్పారు. తిరిగే చేప ప్రతిబింబాన్ని గమనించడం ద్వారా, దాని కన్నుపై గురిపెట్టే అర్జునుడి పురాణ విన్యాసం నుంచి ప్రేరణ పొంది, ఆర్గానోక్యాటలిటిక్ ప్రతిచర్యలు బహుళ అవకాశాలలో ఒక నిర్దిష్ట ఉత్పత్తిని ఎలా లక్ష్యంగా చేసుకోవచ్చో వివరించారు. ఇది ఆర్గానోక్యాటలిసిస్ లో 'ఉత్పత్తి జ్ఞాపకశక్తి' అనే భావనపై విస్తృత చర్చకు దారితీసింది. ఇక్కడ ఉపరితలాలు, ఉత్ప్రేరకాలు అధిక ఎంపిక, ఖచ్చితత్వంతో కలిసి పనిచేస్తాయన్నారు.



సాంస్కృతిక కోణాన్ని జోడిస్తూ, ప్రొఫెసర్ రామాచారి సైక్లో ఆక్టేన్ల సంశ్లేషణలో కీలకమైన బంధం ఏర్పడటాన్ని పౌరాణిక సేతుబంధనం లేదా రామ సేతుతో పోల్చారు. ఇది దైవిక వంతెనను నిర్మించడానికి సమానమైన పరమాణు చక్రాల యొక్క ఖచ్చితమైన నిర్మాణాన్ని సూచిస్తుందన్నారు. ఈ ఆతిథ్య ఉపన్యాసాన్ని పలువురు అధ్యాపకులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తదితరులు ఆసక్తిగా విని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ప్రొఫెసర్ రామాచారి తన ఆలోచనాత్మక ఉపన్యాసంలో విలువైన అంతర్దృష్టులను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భవిష్యత్ పరిశోధన సహకారం, మేధో అన్వేషణకు స్ఫూర్తిదాయక వేదికగా నిలిచింది.

# అగర్వాల్ సమాజ్‌లో ఐదుగురు సలహాదారుల నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ అగర్వాల్ సమాజ్ లో నూతనంగా ఐదుగురు సలహాదారులను నియమించారు. ఈ మేరకు మంగళవారం అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ నూతన కమిటీ ద్వారా సమాజం యొక్క సమర్థవంతమైన మార్గదర్శకత్వం కోసం అగర్వాల్ సమాజ్ తెలంగాణలో ఐదుగురు సలహాదారులను నియమించినట్లు చెప్పారు. బద్రివిశాల్ బన్సాల్, చంద్రకాంత్ దకోటియా, డాక్టర్ అంజని కుమార్ అగర్వాల్, వినోద్ అగర్వాల్, హరీష్ గుప్తా లుగా ఉన్నారు. సలహాదారు నాయకత్వంలో, సమాజ్ పురోగతిలో చాలా సహాయం పొందుతుందని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా తెలిపారు. అగర్వాల్ సమాజ్ సభ్యత్వ రుసుమును ఒక సంవత్సరానికి రూ. 350 నుండి రెండు సంవత్సరాలకు రూ. 21కి తగ్గించడంపై సలహాదారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అగర్వాల్ సమాజ్ ఎన్నికలలో కేంద్ర కమిటీ నుంచి విరమించే అధ్యక్షుడికి, మాజీ అధ్యక్షుడికి, శాఖ యొక్క నిష్క్రమించే అధ్యక్షుడికి ఓటు హక్కు కల్పించడం, కుటుంబంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సభ్యత్వం తప్పనిసరి చేయడం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు (మైనర్‌లు) ఉన్నవారికి ఉచితంగా సభ్యత్వం కల్పించడం వంటి సమస్యలపై చర్చిస్తామని వివరించారు. సమాజంలోని సభ్యులందరితో కలిసి పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రివిలేజ్ కార్డును అందించడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని తెలిపారు.

# గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్: శస్త్రచికిత్స అవసరం లేదు!

## రివియా వాస్క్యులర్ ఇన్‌స్టిట్యూట్ సహవ్యవస్థాపకుడు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళలకు ఉన్న ఆరోగ్య సమస్యల్లో చాలా ఎక్కువగా ఉన్నా, చాలామంది పెద్దగా పట్టించుకోని సమస్య.. గర్భాశయం లో ఫైబ్రాయిడ్స్. 25 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లో ప్రపంచవ్యాప్తంగా 30–40% మందిని ప్రభావితం చేస్తున్న ఈ సమస్య భారతీయుల్లో మరింత ఎక్కువగా ఉందని పరిశోధనల్లో తెలుస్తోంది. వీటిని చాలావరకు గుర్తించడం లేదు, చికిత్స చేయట్లేదు. క్యాన్సర్ కాని ఈ ఫైబ్రాయిడ్లు.. గర్భాశయ కండర కుహరంలోపల పెరుగుతాయి. దీని లక్షణాల్లో రుతుక్రమంలో రక్తస్రావం ఎక్కువగా కావడం, కడుపునొప్పి, బ్లోటింగ్, తరచు మూత్రవిసర్జకు వెళ్లాల్సి రావడం లాంటివి ఉంటాయి. అయినా చాలామంది చికిత్సకు వెళ్లరు. దీంతో ఈ సమస్యలు చివరకు హిస్టరెక్టమీకి వెళ్లేవరకు వస్తున్నాయి. గర్భాశయం లోపల పెరిగే ఈ ఫైబ్రాయిడ్ల వల్ల గర్భాశయం ఆకారం మారిపోయి, లోపల పిండం రూపొందదు. గర్భాశయ కండరం బాగా లోపల పెరిగే ఈ ఫైబ్రాయిడ్ల వల్ల గర్భాశయ లైనింగ్‌కు రక్తసరఫరా తగ్గడం, లేదా ఫాలోపియన్ ట్యూబ్‌లకు అడ్డం పడడం, అండం ఉత్పత్తి కావడం, ఫలదీకరణ, పిండం పెరగడం లాంటి వాటిలో సమస్యలు వస్తాయి. ఫైబ్రాయిడ్ల వల్ల గర్భస్రావం, నెలలు నిండకముందే పుట్టడం, ప్రసవం సమయంలో సమస్యల్లాంటివి కూడా రావచ్చు. ఈ ఫైబ్రాయిడ్లు అత్యంత సూక్ష్మస్థాయి నుంచి ద్రాక్ష పండు కంటే పెద్దగా వరకు ఉంటాయి. ఇవి గర్భాశయంతో పాటు రోజువారీ జీవనాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. పనిలో ఉత్పాదకత, వ్యక్తిగత సంబంధాలు,పిల్లలు పుట్టే విషయాల్లో నూ సమస్యలొస్తాయి. ఫైబ్రాయిడ్లన్నింటికీ చికిత్స అవసరం లేదు.అయితే, 25% మంది మహిళలకు తీవ్ర లక్షణాలు ఉండడంతో చికిత్స అవసరం అవుతుంది అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఆబ్స్టెట్రీషియన్స్ అండ్ గైకాలజిస్ట్స్ (ఏసీఓజీ) సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. హిస్టరెక్టమీ, మయోమెక్టమీ దీనికి పరిష్కారాలు. కానీ ఈ రెండూ పెద్ద శస్త్రచికిత్సలే కావడంతో కోలుకోడానికి సమయం ఎక్కువ పడుతుంది. హిస్టరెక్టమీ చేయించుకుంటే ఇక పిల్లలు పుట్టరు. హిస్టరెక్టమీ వల్ల దీర్ఘకాల సమస్యలుంటాయి. చిన్నవయసులో చేయించుకుంటే పెల్విక్ ఫ్లోర్ పనిచేయకపోవడం, మూత్రం ఆపుకోలేకపోవడం, పెల్విక్ ఆర్గాన్ ముందుకురావడం లాంటి సమస్యలు రావచ్చు. బీజకోశాలు (ఓవరీ) కూడా ప్రభవితం అయితే హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి జీవననాణ్యత దెబ్బతింటుంది. సరైన పరిష్కారం ఏంటి?అందుకే యుటెరైన్ ఫైబ్రాయిడ్ ఎంబొలైజేషన్ (యూఎఫ్ఈ) ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన, సురక్షితమైన, కోతల్లేని చికిత్సా ప్రత్యామ్నాయం. యూఎఫ్ఈ వల్ల మహిళల పునరుత్పాదక ఆరోగ్యం బాగుంటుంది, భవిష్యత్తులో సమస్యలు ఉండవు. ఫైబ్రాయిడ్ల వల్ల గర్భాశయం బాగా పాడవ్వకముందే యూఎఫ్ఈ చేస్తే పునరుత్పాదక పలితాలు కూడా బాగుంటాయి. యూఎఫ్ఈ అంటే ఏంటి.. యుటెరైన్ ఫైబ్రాయిడ్ ఎంబొలైజషన్ (యూఎఫ్ఈ) అనేది.. ఇమేజింగ్ ఆధారిత, శస్త్రచికిత్స అవసరం లేని చికిత్స. దీన్ని ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులు చేస్తారు. సన్నటి క్యాథెటర్ ఉపయోగించి, ఫైబ్రాయిడ్లకు రక్తసరఫరా చేసే రక్తనాళాలను బ్లాక్ చేస్తారు. దాంతో అవి సన్నబడిపోతాయి, అదే సమయంలో గర్భాశయానికి ఏమీ కాదు. సాధారణ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఉండే ప్రయోజనాలుచికిత్స సమర్థత: యూఎఫ్ఈ చేసిన తర్వాత 85%–%90% మహిళలకు లక్షణాలు చాలావరకు తగ్గాయికోలుకునే సమయం, ఆస్పత్రిలో ఉండడం: చాలామంది 24 గంటల్లోపే ఇంటికి వెళ్తారు, 7%–%10 రోజుల్లో తేలికపాటి పనులు చేసుకోవచ్చు. భద్రత: యూఎఫ్ఈ వల్ల పెద్ద సమస్యల రేటు 1% లోపలే ఉంటుంది. దీంతో ఫైబ్రాయిడ్ల చికిత్సల్లో ఇది సురక్షితమైనది. సంతానసాఫ్యంపై ప్రభావం: పిల్లలు పుట్ట వయసులో ఉన్న మహిళలకు గర్భాశయాన్ని కాపాడడం చాలా ముఖ్యం. యూఎఫ్ఈ వల్ల పిల్లలు పుట్టే సామర్థ్యం అలాగే ఉంటుంది. అవగాహన ఎందుకు అవసరం ఇన్ని రకాల సానుకూలతలు ఉన్నా యూఎఫ్ఈని మన దేశంలో అంతగా ఉపయోగించడం లేదు. చాలామంది మహిళలు అనవసరంగా మయోమెక్టమీలు, హిస్టరెక్టమీలు చేయించుకుంటున్నారు. వారికి ఈ తరహా చికిత్సల గురించి చెప్పట్లేదు. రివియా వాస్క్యులర్ ఇన్‌స్టిట్యూట్‌లో అవగాహన, త్వరగా గుర్తించడం, రోగుల ఆధారిత చికిత్సలకు ప్రాధాన్యం ఇస్తాం. ఇక్కడి ఇంటర్వెన్షనల్ రేడియాలజీ బృందానికి అత్యాధునికమైన యూఎఫ్ఈ లాంటి చికిత్సల్లో ప్రత్యేక నైపుణ్యం ఉంది. సరైన సమయానికి, సాక్ష్యాధారాల ఆధారిత పరిష్కారాలతో చికిత్స చేస్తూ.. రోగులు త్వరగా కోలుకునేలా, వారి సంతాన సాఫల్యతను కాపాడేలా చూస్తాం. జూలై నెలను గర్భాశయ ఫైబ్రాయిడ్ల అవగాహన మాసంగా నిర్వహిస్తారు. వీటిగురించి ఆలోచించి, సరైన చికిత్సలవైపు వెళ్లడానికి ఇదే సరైన సమయం. రుతుస్రావం సమయంలో విపరీతమైన నొప్పి, పొత్తికడుపులో అసౌకర్యం, రక్తస్రావం ఎక్కువగా కావడం సాధారణ లక్షణాలు కావు. ఇవన్నీ కోతలు అవసరం లేని చికిత్స చేయించుకోవడానికి ముందస్తు లక్షణాలు.

# పెట్టం నవీన్‌కు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యునిగా నియామకం

## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన నారికేల నరేశ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యునిగా నూతనంగా నియమితులైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్, ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్ పెట్టం నవీన్ కి ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా ఖైరతాబాద్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు నరికేలా నరేష్ కుమార్ తో కలిసి న నాయకులు దినేష్, రామకృష్ణ, విజయ్, మనోహర్ లు నవీన్ నీ కలిసి అభినందనలు తెలిపారు. రవాణా రంగంలో నూతన మార్గదర్శకతను అందించేందుకు నవీన్ బాధ్యతలతో ముందుకు సాగుతారని, రాష్ట్ర అభివృద్ధికి ఆయన సేవలు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వెంకటేశ్వరనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా

## కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వెంకటేశ్వర నగర్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుం టానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొ రేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నా రు. మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజ న్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ లో పర్యటిం చిన ఆయన, స్థానికులను కలిసి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. పాడైన పవర్ బోర్ ను మర్మతు చేయించాలని, ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభ షిఫ్ట్ చేయించాలని ఈ సందర్భంగా కాలనీవాసు లు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి ఆయన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి వెంటనే ఈ పనులు ప్రారంభమయ్యేలా తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండ లి మేనేజర్ నవీన్, ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్, స్థానికులు నర్సింహ, సురేందర్, సురేష్, రాజేందర్, అశోక్,నరహరి, శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# కళాప్రేమికుడు 'జీవీఆర్' : 'గోపరాజు'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి బస్సుప్రమాదంలో సోమవారం ఆకస్మికంగా మరణించడం పట్ల తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపరాజురవి ఓ పత్రికాప్రకటనలో సంతాపం తెలిపారు. జీవీఆర్ ఆత్మకు శాంతికలగాలని ప్రార్థించారు. తెలుగురాజ్యం ఫౌండేషన్ తో కలిసి జీవీఆర్ పనిచేసారని అన్నారు. సహృదయుడు, కళల పట్ల ప్రేమికుడు జీవీఆర్ అని గోపరాజు పేర్కొన్నారు. జీవీఆర్ కు నివాళులు అర్పించారు.

## మెస్ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని నిజాం కళాశాల అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నిజాం కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రటరీ పృథ్వీ తేజ ఇతర విద్యార్థి నేతలతో కలిసి మాట్లాడారు .రాష్ట్రమంతా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ , అనుబంధ కళాశాలగా ఉన్న నిజాం కళాశాలకు రావాల్సిన రూ .15 కోట్ల 50 లక్షల పైచీలుకు బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనికి రాని ప్రతీ శాఖకు మంత్రిని నియమిస్తున్నారు గానీ రాష్ట్ర మరియు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖకు మంత్రి లేకపోవడం శోచనీయమని ఎద్దేవాచేశారు.

# లైబ్రరీలో బోనాలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సిటీసెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లిలో మంగళవారం శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి బోనాల వేడుకలు నిర్వహించారు. నగర గ్రంథాలయ సంస్థ పరిధిలోని అన్ని గ్రంథాలయాల నుండి ఉద్యోగులు, మహిళాఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఈ పండుగలో పాల్గొన్నారు.మాజీ రాజ్యాసభసభ్యుడు ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

# రిజర్వేషన్ల పట్ల బట్టబయలైన బిజెపి విధానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు మాటల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ల పట్ల బీజేపీకి ఉన్న విధానం బట్టబయలు అయిందని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు అన్నారు. చేతులు దులుపుకునే చట్టం బీసీలకు వద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్బాగ్లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య తో కలిసి చిరంజీవులు మాట్లాడారు. 42% బీసీల రిజర్వేషన్ విషయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ఎండగడుతున్నామన్నారు. కోర్టులో నిలవదు అంటున్న కాంగ్రెస్ నేతలు ముందు చట్టం చేయాలని ,తర్వాత కోర్టులో చూసుకుందామని అన్నారు.9వ షెడ్యూల్లో పెట్టిన ఏ బిల్లును సుప్రీంకోర్టు కొట్టి వేయలేదని విషయం తెలుసుకోవాలన్నారు. అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి, ప్రస్తుతం రిజర్వేషన్లపై ద్వంద వైఖరి పాటించడం తగదన్నారు. గుజరాత్ లో సైతం ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్లు ఇస్తున్నారని తెలిపారు. బీసీల ఓట్లతో అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఈ బిల్లుపై ఇంతవరకు ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం గాని, ప్రధానితో చర్చించడం గాని కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెలిపారు. వచ్చే ఆగస్టు 8 ,9 లలో ఢిల్లీలో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో స్పందించిన విధంగానే బీసీల రిజర్వేషన్ బిల్లుపై కూడా స్పందించాలన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లుపై చర్చించి 90 షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లపై అగ్రకుల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. గత బిఆర్ఎస్ సైతం బీసీలను గౌరవించలేదని చెప్పారు. 9వ షెడ్యూల్లో చేర్చడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో చిత్తశు ద్ధి లేదని తెలిపారు. తమిళనాడులో 1994 నుంచి 69% రిజర్వేషన్లు అమలవుతున్న విషయం బిజెపి ప్రభుత్వానికి తెలియదా అని విమర్శించారు. బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అపరిపక్వ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే బీసీ మేధావులతో చర్చకు రావాలని సవాలు విసిరారు. ఈ సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఫోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, ఐలి వెంకన్న గౌడ్, కె.వి గౌడ్, చెన్నా శ్రీకాంత్, కిరణ్ కుమార్ గౌడ్ ,శివ ముదిరాజ్, షామీర్పేట రాజేష్, దుర్గయ్య గౌడ్, ఎర్ర మాధ వెంకన్న, వేణు ,బైరు శేఖర్, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కలుషిత మంచినీటి నివావరణ కోసం ప్రత్యేక కృషి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కలుషిత మంచినీటి నివావరణ కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని స్థానిక వాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విధ్యుత్ స్థంబాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోల పర్మిట్‌లలో వందల కోట్ల కుంభకోణం

- దీనిపై సిబిసిఐడి విచారణ చేయించాలి
- మహముద్ హుస్సేన్ మక్కి డిమాండ్



చార్మినార్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం జి ఓ నెంబర్ 263,ప్రకారం జారీ చేసిన ఆటో పర్మిట్ ల వందల కోట్ల కుంభకోణం పై తెలంగాణ ప్రభుత్వం సి బి సి ఐ డి తో విచారణ చేసి భాద్యులైన అధికారుల పై షో రూమ్ ల యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిటీ ఆటో మోటర్ క్యాబ్ వెల్ఫేర్ సొసైటీ, త్రీ వీలర్స్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ల అధ్యక్షుడు మహముద్ హుస్సేన్ మక్కి అన్నారు, మంగళవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ తమ యూనియన్ ల ఆధ్వర్యంలో పోరాటాల ఫలితం ప్రభుత్వం జి ఓ నెంబర్ 263,ప్రకారం ఆటో పర్మిట్ లు జారీ చేసిందని ఆటో పర్మిట్ల ఆన్ లైన్ భాధ్యత మాత్రం ఆటో షో రూమ్ లకు అప్పగించడంతో ఫైనాన్సర్లు దళారులు తమకు సంప్రదించిన ఆటో డ్రైవర్ల వారికీ ఆటో షో రూమ్ కు వెళ్లి ఆన్ లైన్చేస్తున్నారని ఆటో షో రూమ్ యజమానులతో కుమ్మకై , పేద డ్రైవర్లకు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు,పేద డ్రైవర్ లు ఆటో పర్మిట్ ల కోసం షో రూమ్ లకు వెళితే అక్కడ ఉంచిన ఓ డబ్బా లో దరఖాస్తు వేసి పోవాలని ఆదేశిస్తున్నారని,డబ్బా లో వేసినపేద డ్రైవర్ లకు ఆన్ లైన్ చేయడం లేదన్నారు,దళారులు ఫైనాన్సర్ల ద్వారా వెళ్లిన వారికే ఆన్ లైన్ చేసి న వారికే ఆటోలు వస్తున్నాయన్నారు, ఆటోలు మంజూరు అయినా వారికీ దళారులు ఫైనాన్సర్లు,ఆటో ధర 2.60,లక్షలు ఉంటే ధర 3.20లక్షలకు విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నరన్నారు, తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి కమిషనర్ వెంటనే ఆటో పర్మిట్ ల వందల కోట్ల కుంభకోణం పై సీబీసీఐ డి తో విచారణ చేయాలనీ భాద్యులైన అధికారులకు షో రూమ్ లా యజమానుల పై కఠిన చర్యలు తీసుకోని షో రూమ్ లలో దరఖాస్తు చేసిన అర్హులైన పేద డ్రైవర్లకు న్యాయం చేయాలనీ లేని యెడల దరఖాస్తు చేసుకున్న ఆటో డ్రైవర్ లతో కలసి రవాణా శాఖ మంత్రి, కమిషనర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టుతామని హెచ్చరించారు, ఈ కుంభకోణంపై విచారణ చేయించకపోతే సీఎం ఇంటిని కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి, నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య, పద్మా, అంజమ్మ, యం.లక్ష్మి, గాలిపోచమ్మ బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బిజెపి నాయకులకు తన అత్మకథ పుస్తకాలను అందచేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



సీతాఫలమండి మేజర్ న్యూస్: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వీయ జీవిత చరిత్ర ప్రజల కథే నా అత్మకథ పుస్తకాలను సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులకు మంగళవారం రోజు అందజేసారు. బండారు దత్తాత్రేయ జీవితం మాకందరికీ ఎంతో ఆదర్శనీయమని సికింద్రాబాద్ కంటెస్టెంట్ బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి తెలిపారు. ప్రజల కోసం దత్తాత్రేయ నిరంతరం పాటు పడతాడని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజలకు అందించిన ఘనత దత్తాత్రేయ దని మేకల సారంగపాణి తెలిపారు. మంగళవారం రోజున బండారు దత్తాత్రేయ స్వహస్తాలతో ఈ పుస్తాకాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.వి.వి సత్యనారాయణ,కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్, సీనియర్ నాయకులు కన్నాబిరం, కొమురయ్య, అంబాల రాజేశ్వర్‌రావు, హనుమంతు ముదిరాజు, రాము వర్మ, రాజేష్ ముదిరాజు, ఓం ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లును దర్శించుకున్నా (గౌడ సంఘం ముఖ్యులు) బాలరాజ్ గౌడ్, చందర్ (హనుమాన్ దేవాలయం చైర్మన్)



కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లును దర్శించుకున్నా (గౌడ సంఘం ముఖ్యులు) బాలరాజ్ గౌడ్, చందర్ (హనుమాన్ దేవాలయం చేర్మెన్)బోనాల పండుగ సందర్భంగా సోమవారం రోజున చిలకలగూడ లోని చారిత్రాత్మకమైన శ్రీ కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న నామాలగుండా (వీరాంజనేయ స్వామి) చైర్మన్ చందర్ మరియు గౌడ్ సంఘం ముఖ్యులు బాలరాజ్ గౌడ్‌లను ఆలయ దే వాలయ ధర్మలయ శాఖ అధికారి వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారిని పురోహితులు ఇరువురికి అశిర్వచనం చేసారు.

# కల్తీ కల్లు బాధితులకు న్యాయం చేయాలి

## ఎక్సైజ్ శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావుకు ఆప్ నేతల వినతి పత్రం



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ :తెలంగాణలో కల్తీ కల్లును నిషేధించి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఎక్సైజ్, పర్యాటక మరియు సంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావు కు రవీంద్ర భారతిలో మంగళవారం ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో ఆప్ ప్రతినిధి సభ్యులు కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కల్తీ కల్లు వినియోగం కారణంగా సంభవించిన విషాద సంఘటనలపై ప్రభుత్వం దృష్టిని పెట్టాలని, ప్రమాదకరమైన పానీయం ఫలితంగా పది మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మంది ఆసుపత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో లైసెన్స్ పొందిన కల్లు ట్యాపర్లు లేరని, అయినప్పటికీ స్థానిక దుకాణాలలో గణనీయమైన మొత్తంలో కల్తీ కల్లు అమ్ముడవుతోందని అన్నారు. నిజాయితీ లేని కాంట్రాక్టర్లు క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం, డయాజెపామ్, మిథనాల్, మెగ్నీషియం క్లోరైడ్, కృత్రిమ తీపి పదార్థాలు మరియు యూరియా వంటి ప్రమాదకరమైన రసాయనాలను కలిపి వంద లీటర్ల అసలు కల్లు తో 1000 లీటర్ల కల్తీ కల్లు తయారు చేస్తున్నారని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం జంట నగరాల్లో కల్లు అమ్మకాలను నిషేధించి, ఈత, తాటి చెట్ల దగ్గర మాత్రమే అమ్మకాలను అనుమతించాలని నిర్ణయం తీసుకుందని అయన గుర్తు చేసారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఈ నిషేధాన్ని ఎత్తివేయడం వలన కల్తీ కల్లు అమ్మకాలను పెట్టుబడిగా పెట్టే మద్యం మాఫియా ఆవిర్భావానికి దారితీసిందని తెలిపారు. కల్తీ కల్లు ద్వారా మరణించిన వారి కుటుంబాలకు రూ .20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు మరియు బాధపడుతున్న బాధితులకు రూ .5 లక్షల సహాయం, కనీస ఆరోగ్య సహాయం అందించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు ఎంఏ. మజీద్, నర్సింగ్ యమునా గౌడ్, విజయ్ మల్లంగి, డా. లక్ష్య నాయుడు, దర్శనం రమేష్, అజీమ్ బేగ్, స్వర్ణ సుబ్బారావు, కృతాబుద్దీన్, డా. అన్సారీ, అడ్డంకి రవీందర్, డా.పరుచూరి నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రముఖ సంఘ సేవ కుడు-మల్ల యోధుడు ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ 13వ రోజు కర్మకాండ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, మల్ల యోధుడు ఠాకూర్ జగత్‌సింగ్ ఈనెల 12వ తేదిన ఆకస్మికంగా మృతి చెందిన విషయం పాఠకులందరికి తెలిసిందే. కీర్తిశేషులు ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ నిత్యం తెల్ల రంగు చొక్కా...తెల్ల రంగు లుంగీలోనే గడిపేవారు. గతంలో ఠాకూర్ జగత్‌సింగ్‌తో పలువురు మాజీ మంత్రులు,ఏమ్మెల్యేలు,మాజీ ఏమ్మెల్యేలతోకూడ మంచి సత్సంబంధాలు పెంచుకున్నారు. ఆయనకు జంట నగరంలోనేగాక,శివారు ప్రాంతాలు, తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక,మహరాష్ట్రల్లోకూడ ఆయన అభిమానులు,ఆత్మీయులు ఉన్నారు. ఠాకూర్ జగత్‌సింగ్ అంతిమ యాత్రకు వేలాది మంది ఆత్మీయులు,అభిమానులు,బంధు,మిత్రులు తరలివచ్చి,కన్నీటి దుఃఖంతో ఘనంగా నివాళులు అర్పించారు. తన స్వగృహనికి విచ్చేసిన వారిని నవ్వుతో ఆప్యాయతగా పలకరించి,వారి సాధక బాధలు అడిగితెలుసుకుని,వెంటనే వారి కష్టాలను తీర్చడం ఆయన నైజం. బాధతో వచ్చిన వారిని సంతోషంతో పంపించడంలో ఆయనకు సాటిలేరు. ఏందుకంటారా.... ఆయన నిత్యం సామాజీక, దార్మిక సేవా కార్యక్రమాల్లో ఏప్పటికి ముందుంటారన్నది స్థానికంగానున్న వారందరికి తెలిసిందే. ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ దానాల్లో మాత్రం దాన కర్ణుడు... ఆపదలోనున్న వారికి ఆపద్బంధువు... సేవా కార్యక్రమాల్లోమాత్రం భోళా శంకరుడిగా ఏప్పటికి ముందుండి సేవలు అందించడంలో ఆశ్చర్యం పోవల్సిన అవసరంలేదు. అది కరోనా సమయం.... ఆ సమయంలో ఠాకూర్ జగత్‌సింగ్‌వద్దకు వచ్చిన వారికి అండగా నిలిచి, వారికి ధన రూపంలోనేగాక,నిత్యావసర వస్తువులను అందించడంలోకూడ ఎంతో కీలక పాత్రను పోషించిన విషయం స్థానికులకు తెలిసిందే. చాలా దేవాలయ నిర్మాణాలకి,అన్న దానాలకు,నిరుపేద ఆడ పడుచుల పెళ్ళిళ్ళకు ఆర్థిక సహాయం అందించడం, రెజ్లింగ్ ఆటగాళ్ళకు అండగా నిలవడం....

వృద్ధులకు,వితంతులకు నెల వారిగా పింఛన్లుకూడా అందించి, అందరి హృదయాల్లో చెరగనిముద్రను సంపాదించుకున్న ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ 13వ కర్మ కాండ కార్యక్రమం బుధవారం కార్వాన్ చౌరస్తాలోని ఆయన నివాసంలో పెద్ద ఏత్తున నిర్వహించేందుకు ఆయన కుమారులు ఠాకూర్ హీరా సింగ్,ఠాకూర్ సంజయ్ సింగ్‌లు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాన్న గారి ఆశయ సాధనకోసం,ఆయన ఏవిధంగా నిరంతరం సామాజీక,ధార్మిక సేవా కార్యక్రమాలను చేపట్టినట్లే,తాముకూడ ఆయన బాటలోనే నడిచి ,సహాయంకోసం తమ నివాసానికి వచ్చిన నిరుపేదలకు తమవంతు బాధ్యతగా అండగా నిలిచి, తమవంతు సహకారం అందిస్తామన్నారు. మా నాన్నగారు మానుంచి దూరమైనప్పటికి ఆయన మధురస్మృతులు మా మదిలో మెదులుతూనే ఉంటాయి. నాన్నగారి ఆత్మకు శాంతి చేకూర్చేవిధంగా తాము భగవంతుడిని ప్రార్థిస్తాం.

# ఉద్యమ చరిత్ర కలిగిన గొప్ప కవి దాశరథి

## జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22: ఉద్యమ చరిత్ర కలిగిన గొప్ప కవి దాశరథి అని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు జాగృతి ఆధ్వర్యంలో తెలుగు విశ్వ విద్యాలయం సురవరం ప్రతాపరెడ్డి సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కవిత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దాశరథికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రముఖ కవి దాశరథి శతజయంతి వేడుకలు ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించాలని సంవత్సర కాలంగా తెలంగాణ జాగృతి సంస్థ నుండి అనేకసార్లు ప్రభుత్వాన్ని కోరుతూ.. వచ్చామని తెలిపారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన గొప్ప కవి వేడుకలు ప్రభుత్వం తరపున చాలా అంగరంగ వైభవంగా జరగాలని డిమాండ్ చేస్తూ వచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని, దాశరధికి సరైనటువంటి గౌరవం ఇవ్వలేదని అనే మాట మనసులో ఉన్నప్పటికీ తమవంతుగా దాశరధిని గౌరవించుకోవడం మన కర్తవ్యంగా భావించి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. దాశరధిని వేసినటువంటి నిజామాబాద్ జైల్లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకొని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను నిజాం ప్రభుత్వానికి ధైర్యంగా అనేక రకాలుగా విమర్శించి ప్రజల్లో చైతన్యం నింపడానికి ప్రయత్నం చేసినటువంటి గొప్ప మనిషి దాశరధి అని కీర్తించారు. ఒకప్పుడు రాచరిక పాలన జరిగేదని మాట్లాడితే గొంతులు కోసే పాలన జరుగుతున్నటువంటి సమయంలో దాశరధి




చిన్నగూడూరులో జరుగుతున్నటువంటి అన్యాయాలపై ప్రజలను చైతన్యవంతం చేశారని తెలిపారు. ఆనాడు దాశరధి ప్రత్యేకంగా తనంతట తాను ఆదివాసీలు, గిరిజనులు, హరిజనుల వద్దకు వెళ్లి చైతన్యం చేశారని పేర్కొన్నారు. సామాజిక వివక్షను తుడిచి పెట్టాలంటే కవిత్వమే ఆయుధమని గర్వంగా ప్రకటించుకొని ముందుకెళ్ళినటువంటి వ్యక్తి దాశరధి అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయుడు కే శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ప్రముఖ సాహితివేత్త డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ , ప్రొఫెసర్ హరగోపాల్ దాశరధి కుమారుడు లక్ష్మణ్, మౌనశ్రీ మల్లిక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం అగ్నిశిఖ పేరిట కవి సమ్మేళనం నిర్వహించారు.

# నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

## పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,పుష్పనగేష్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఆర్.సీ పురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాండ్‌మేళాలు, కళాకారుల విన్యాసాలు, పోతరాజుల నృత్యాలతో బోనాల వేడుక కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. శ్రీ ఎల్లమ్మ తల్లి కృప ఎల్లప్పుడూ మార్కెట్ వ్యాపారులపై, ప్రజలపై ఉండాలని కోరుకుంటూ ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, మొయిజ్, డి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్యామల రాజు, లాల, రామ్ చందర్, అస్లాం, అజీమ్ మార్కెట్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పైనీర్ ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా అర్చన కార్యక్రమం



చార్మినార్, మేజర్ న్యూస్ : దూద్ బౌలి పైనీర్ ముత్యాలమ్మ దేవాల యం లో మంగళవారం అర్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దోరేటి ఆనంద గుప్తా మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ గురువారం నుండి ప్రారంభమైన అమ్మవారి బోనాల ఉత్సవాలు నేడు మంగళవారం మహా అన్నప్రసాద కార్యక్రమంతో ముగిశాయని ఆయన తెలిపారు ఈ ఉత్సవాలకు సహకరించిన ఉమ్మడి దేవాలయ కమిటీతోపాటు వివిధ ప్రభుత్వ సంస్థలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు .కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కట్టా వెంకటాచలం ముదిరాజ్ .లతోపాటు కమిటీ ప్రతినిధులు లక్ష్మణ్ గుప్తా.కోశాధికారి సంతోష్. శ్రీనివాస చారి. శ్రీధర్ గౌడ్. సుధాకర్ గుప్తా కార్తీక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## లాల్‌దర్వాజాలోని సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో

# భవిష్యవాణిని వినిపించిన మాతంగి అనురాధ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబోనాల పండుగను పురస్కరించుకుని సోమవారం లాల్‌దర్వాజాలోని చారిత్రాత్మకమైన శ్రీ సింహవాహినీ మహంకాళి అమ్మవారి ఆలయంవద్ద" మాతంగి అనురాధ" రంగం ఏక్కి భక్తులకు భవిష్యవాణిని వినిపించారు. భవిష్యవాణిని వినేందుకు జంట నగరాలు,ఇతర జిల్లాలు,ఇతర రాష్ట్రాలనుంచికూడా సుమారు లక్షకుపైగా భక్తులు తరలివచ్చి,రంగం కార్యక్రమంను తిలకించారు.

**అమ్మా....నీకు అన్ని చేశాం....** అన్ని రకాల తొమ్మిది రోజులపాటు పూజలు చేశాం తల్లి.....మమ్ములను కాపాడవల్సిన బాధ్యత మీపైనే ఉంది తల్లి.....

మీరు నాకు సమర్పించిన అన్ని రకాల పూజలను ఎంతో సంతోషంగా అందుకున్నా బాలుడా....నేను మీ పొలిమేరచుట్టూ తిరుగుతూనే ఉన్నా.... నా పిల్లలను కాపాడుతూనే ఉన్నా...కానీ మీరు చేసిన పాపాలవల్లనే ఈ దుష్ట ఆలోచన,దుష్ట బుద్దులు జ ం ౕ ు గ ౕ ు త ౕ ు న్నా ు ం ు ు బాలుడా....ఆనందం....సంతోషం.....నాకు **గడప...గడప...నుంచి సాకా రావాలి....**యాప బిళ్ళలతో సాకలు పెట్టాలి.... పప్పు,బెల్లంతో వైనాలు ఇచ్చుకోవాలి....శుక్రవారం,మంగళవారం,గురువారం రోజుల్లో పసుపు,బొట్టులు ఇచ్చుకుని ముత్తయిదువలు నాదగ్గరకువచ్చి,హారతి ఇచ్చి, వాళ్ళ ఇంటికి శాంతికోసం వేడుకోవాలి బాలుడా.....

మీరు దేవాలయాన్ని విస్తరించినా....నేను ఉన్న దగ్గరనే ఉంటాను. బాలుడా నన్ను మాత్రం ఏక్కడకు కదపకూడదు.....ఆలయాన్ని మీరు ఏంత పెద్దదిగా చేసుకున్న **నేను ఏక్కడ ఉండను అక్కడనే ఉంటా.....** ఉగ్రవాదులు,దుర్మార్గులు,దుష్టులు వాళ్ళు చేసిన పాపాలను వారే అనుభవిస్తారు. నా పిల్లలను నేను కాపాడుకునే వస్తున్నాను. నేను సింహహినీగా వెలిసినా.... కలకత్తా కాళిగా.... ఉజ్జయినీ మహంకాళిగాఉన్నా.....వర్షాలు ఉన్నాయి...అన్ని కాలాలు,అన్ని విధాలుగా నడుస్తునే ఉన్నాయి. కాని మీ దుర్భుద్ధి,దురాలోచనలు మీరు చేసిన పాపాలవల్ల ఏప్పుడు ఏమి ఇవ్వాలో ఇస్తున్నాను ఏవరిని ఏవిధంగా కాపాడుకోవాలో ఆవిధంగానే కాపాడుకుంటూ వస్తున్నాను. మీరు పిల్లలను మంచి దారిలో పెట్టండి. పిల్లలకు మంచి బుద్ధులు నేర్పించండి,దీనివల్ల ఏలాంటి దుర్బుద్ధి రాదు... ఐదు వారాలు యాపతో అభిషేకం చేసిన రోజున ఆరోజు బోనం పెట్టండి బాలుడా....అందుకే నాకు ఐదు వారాలు యాప బిళ్ళలతో సాకా పోసి,గండ దీపాలు ఇంటపెట్టి, నాకు ఆఖరి వారం రోజు బోనాలు,బోనం ఏక్కించి, నాకు అభిషేకం చేసిన రోజున నాకు బోనం పెట్టండి బాలుడా..... మీ మంచి ఆలోచనలను కలలో నేను నీడలో వచ్చి చూయిస్తూనే ఉన్నా.....అంటూ మాతంగి అనురాధ అమ్మవారు భవిష్యవాణిని వినిపించారు.

## ఫలహార బండ్ల ఊరేగింపులో పాల్గొన్న నాంపల్లి ఆర్.ఐ. అశ్విన్‌కుమార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బోనాల పండుగ జాతరలో భాగంగా దారుసలామ్‌లోని ఓంనగర్ బస్తీవాసుల ఆధ్వర్యంలో ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు నాంపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్ పాల్గొని ఫలహార బండ్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫలహార బండి నిర్వాహకులు,బోర్డు సభ్యులు విజయ్‌తోపాటు సురేష్,భరత్‌లు ప్రత్యేకంగా అశ్విన్‌కుమార్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# ప్రజా పాలనలో ఇంజనీరింగ్ సీట్లకు బహిరంగ డొనేషన్లు విఫలమైన రేవంత్ సర్కార్

### సుమారు వంత కోట్ల దందా అని చెప్పి పాత ఉత్తర్వులే జారీ చేసిన చైర్మన్

### కార్పోరేట్ విద్యా నియంత్రణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇంజనీరింగ్ కళాశాల సీట్ల అక్రమ డొనేషన్లు, ఉద్యోగుల కనీస వేతనాలపై మంగళవారం కార్పోరేట్ విద్యా నియంత్రణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, టి.ఎస్.టి.సి.ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్‌కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి మేనేజ్‌మెంట్ సీట్లను ఆన్‌లైన్‌లో చేస్తామని, ఏటా వేయి కోట్ల దందా నడుస్తుందని చెప్పి పాత పద్ధతిలోనే ఉత్తర్వులు జారీ చేసి యాజమాన్యాల తైలాలకు తలొగ్గినట్లు సామాన్యునికి సైతం అర్ధం అవుతుందని ఆరోపించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు కేసీఆర్ విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ నివేదికల పదే పదే ప్రశ్నించిన ముఖ్యమంత్రి బహిర్గతం ఎందుకు చేయలేదని నిలదీశారు. ఇంజనీరింగ్ ఫీజుల కట్టడి చేస్తా అని చెప్పి మేనేజ్‌మెంట్ సీట్లను బహిరంగ దోపిడికి వదిలేసి పెద్ద ఎత్తున డొనేషన్లు, ఫీజులు, దోపిడీ చేస్తున్న ఎక్కడ ప్రమాణాలు పాటించకున్న ఉద్యోగులకు ఏడవ వేతన సంఘం సిఫారసు జీతాలు ఇవ్వకున్నా ఫామ్ 16 లో ఉన్న లోపాలపై ప్రభుత్వం ఎందుకు విచారణ చేస్తలేదని సత్వరమే స్పందించి యాజమాన్యాలపై ఐటి. ఈడి దాడులు నిర్వహించి డొనేషన్ల దోపిడీ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పదే పదే ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు హై కోర్టుకు వెళ్లడం టిఎఎఫ్ఆర్సీ వైఫల్యం అన్నారు. గతంలో సైంటిఫిక్ అప్రోచ్ లేకుండా యాజమాన్యాలకు తలొగ్గి ఫీజులు నిర్ణచిం చినట్లు ఉందన్నారు. అన్ని ఇంజనీరింగ్ కళాశాల లకు ఒకే తరహా ప్రమాణాలు, ఒకే తరహా ఫీజు విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె. యోగేష్ యాదవ్, బచ్చు రామకృష్ణ, నాంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్‌గూడా కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌పై వెల్డింగ్ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ పోలీసులకి ఫిర్యాదు.

### ఏవెల్డింగ్ షాప్ యజమాని శ్రీనివాస్‌కు మద్దతుగా దళిత సంఘాల ఆందోళన




సోమాజిగూడ/మేజర్ న్యూస్: బోనాల పండుగ రోజు యూసుఫ్‌గూడా, కృష్ణానగర్‌లో ఘర్షణ కలకలం రేపింది. కృష్ణానగర్ బీ బ్లాక్‌లో వెల్డింగ్ షాప్ నడుపుతున్న శ్రీనివాస్ అనే వ్యక్తిపై యూసుఫ్‌గూడా కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ మరియు అతని అనుచరులు దాడికి పాల్పడ్డారంటూ తీవ్ర ఆరోపణలు వచ్చాయి.శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం, "కార్పొరేటర్ దాడి చేస్తుండగా, మనవాళ్లే అని చెప్పి వదిలేయమని అడిగితే, నువ్వు ఎవ్వడివి నాకు చెప్పేది? నీ కులం ఎంత? అంటూ కార్పొరేటర్ నన్ను కించపరిచేలా మాట్లాడారు," అన్నారు.అంతటితో ఆగకుండా, ఇన్నోవా కారులో బలవంతంగా ఎక్కించి, దూరంగా తీసుకెళ్లి చంపేయాలన్న ఉద్దేశంతో కిడ్నాప్ ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ దాడిలో దాదాపు 20 మంది కార్పొరేటర్ అనుచరులు పాల్గొన్నారనీ ,. తన స్నేహితులు సమయానికి అక్కడికి చేరుకొని తనను రక్షించారని శ్రీనివాస్ తెలిపారు.ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన శ్రీనివాస్, తనకు ప్రాణహాని ఉందని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షులు మన్నే శ్రీధర్ రావు మరియు మాల మహానాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని శ్రీనివాస్‌కు న్యాయం జరగాలి అంటూ డిమాండ్ చేశారు."ఈ దళితులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. శ్రీనివాస్ కి న్యాయం జరగకపోతే భారీగా దళితులు ధర్నాకు దిగుతారు," అని వారు హెచ్చరించారు. ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# విజయవంతమైన 'పీరియడ్. ప్లానెట్ పవర్ ఎకో ఎడిషన్




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఒక ఉత్సాహభరితమైన,కనువిప్పు కలిగించే కార్యక్రమంలో విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రుతుక్రమ వ్యర్థాలు,అవి మానవ ఆరోగ్యంపై,పర్యావరణంపై చూపే ప్రభావం వంటి అంశాలపై సుదీర్ఘకాలంగా నెలకొన్న నిశ్శబ్దాన్ని ఛేదించడానికి వారంతా ఏకమయ్యారు.పీరియడ్.ప్లానెట్ .పవర్.ఎకో ఎడిషన్" అని పేరు పెట్టారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ రుతుక్రమంపై ఉన్న అపోహలను తొలగించి, కీలకమైన వాస్తవాలను తెలియజేయడం దీని లక్ష్యం.ప్రస్తుతం వాడుతున్న సాధారణ శానిటరీ ప్యాడ్‌లలో చాలా ప్లాస్టిక్ ఉంటుంది. ఒక ప్యాడ్ దాదాపు 4 ప్లాస్టిక్ సంచులతో సమానం.అవి కుళ్ళిపోవడానికి, భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుంది.భారతదేశంలో ఏటా లక్ష టన్నులకు పైగా రుతుక్రమ వ్యర్థాలు పోగుపడుతున్నాయి. అందుకే, పర్యావరణానికి,శరీరానికి సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఇప్పుడు చాలా అవసరం అన్నారు."నో ప్లాస్టిక్ ఆన్ ప్రైవేట్" అనే ఒక ముఖ్యమైన ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్రచారాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మంజుల అనగాని నడిపిస్తున్నారు.ఈ అంశంపై అవగాహన కల్పించడానికి డాక్టర్ నబత్ లఖాని మహిళల ఆరోగ్యం,రుతుక్రమ అవగాహనపై పని చేస్తున్న మర్హమ్ ఎన్జీవో స్థాపకురాలు అలాగే 95 మిర్చి హైదరాబాద్ బృందం, రోటరాక్ట్ వంటి సంస్థలు ముందుకొచ్చాయన్నారు.ఒకసారి వాడి పారేసే ప్యాడ్‌లలో సింథటిక్ పదార్థాలు, బ్లీచులు, ఇతర హానికర రసాయనాలు వాడతారు.వీటి వల్ల చర్మంపై దద్దుర్లు, దురద, చికాకు కలగవచ్చు.అంతేకాకుండా, ఇవి దీర్ఘకాలంలో మహిళల ఆరోగ్యానికి సంబంధించి ఇతర సమస్యలకూ దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ విధంగా,రుతుక్రమ ఆరోగ్యం,పర్యావరణం రెండింటికీ మేలు చేసే పద్ధతులకు మద్దతుదారులుగా మారాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.



బిఆర్‌యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ %ఎ% కె టి ఆర్ ని కలిసిన మాగంటి వజ్రనాథ్...బి ఆర్ యస్ పార్టీ నాయకులను , కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకునిరావాలని, రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన కె టి ఆర్. మేజర్ న్యూస్ / జూబ్లీహిల్స్

# త్వరలో ట్యాంక్ బండ్ పై దాశరథి విగ్రహ ఏర్పాటు

## రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయితిలలో దాశరథి రచనలు

## రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22: త్వరలో ట్యాంక్ బండ్ పై తెలంగాణ కీర్తికి ప్రతీక దాశరథి కృష్ణమాచార్య విగ్రహం ప్రతిష్ఠించే కార్యాచరణ ప్రారంభిస్తామని రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రంలోని పన్నెండు వేల పైగా వున్న గ్రామ పంచాయతీలు లో దాశరథి రచనలు అందుబాటులో ఉంచుతామని అయన ప్రకటించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూపల్లి కృష్ణారావు పాల్గొని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. తెలంగాణ నేలపై ఉద్యమించిన సాహితీ కిరణం దాశరథి కృష్ణమాచార్య అని కొనియాడారు . తనకు ఏటా వచ్చే ప్రభుత్వ నిధుల నుంచి కోటి రూపాయలు తెలంగాణ సాహితీమూర్తుల రచనలు ప్రతి గ్రంథాలయం లో అందుబాటు లో ఉంచుతామని తెలిపారు. యువత పాశ్చాత్య పోకడకు పోయి చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు మారో కోటి కేటాయిస్తానని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దాశరథి తెలంగాణ ఉద్యమానికి స్పూర్తిన్నారు ఆయన ప్రభావంతో ఎందరో కవులు సామాజిక స్పృహతో రచనలు చేశారని అందులో అవార్డ్ గ్రహీత దేవేందర్ ఒకరు అని చెప్పారు. కవి జయరాజ్ మాట్లాడుతూ.. అనాథలు లేని సమాజాన్ని దాశరధి ఊహించారని ప్రభుత్వం సాకారం చేస్తే దాశరథికి సరైన గుర్తింపు అని చెప్పారు. కవి యాకుబ్ మాట్లాడుతూ.. దాశరథి గీతం ఆ చల్లనీ సముద్ర గర్భం లో జాతి జనులు పాడుకునే మంత్రంగా మారిందన్నారు. స్వాగతం పలికిన సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ అవార్డ్ కు ఎంపిక చేసిన దేవేందర్ తెలంగాణ సాంస్కృతిక జీవన చిత్రాన్ని తన రచనలో చూపారని వివరించారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్త అన్నవరం దేవేందర్ కు దాశరథి సాహితీ పురస్కారాన్ని మంత్రులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ, దాశరథి తనయుడు లక్ష్మణ్, కుమార్తె ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నాట్య గురువులకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ క్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆహుతిలను అలరించాయి అతిథులుగా డాక్టర్ ఎంకే రాము , సూపర్డెంట్ పి వి పి అంజనీ కుమారి , నృత్య గురువులు డాక్టర్ అది కేఎన్ రాజేశ్వరి శ్రీధర్, పి లావణ్య వాగ్దేవి, శ్రీమతి రాధా శేఖర్, స్వరాజ్య లక్ష్మి, స రస్వతీ రాజ్ వికారాబాద్, చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు,.. డాక్టర్ ఎం కె రాము గురువు గురించి పూర్తిగా వివరించారు....ఈ కార్యక్రమంలో శ్రీమతి హరిణి ఈమధ్య ఆ ర్ధ వర్షిని (నర్తనం డాన్స్ ఇన్స్టిట్యూట్ ) . గురుపూజోత్సవం పురస్కరించుకొని వీరిద్దరిని ఘనంగా సన్మానించారు కళా జాగృతి పద్మ వెంకటేష్... ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.

## నాంపల్లి ఆగాపురాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జిల్లాలో వర్షాలు అత్యధికంగా పడుతున్నందున జ్వరాలు ,అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా వైద్యులను ఆదేశించారు. మంగళవారం నాంపల్లి క్లస్టర్ ఆగాపురాలోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక రోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని అన్ని గదులతోపాటు పరిసర ప్రాంతంలో ఏప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డా. హేమలత, మెడికల్ ఆఫీసర్ ఉమేరా,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా దివంగత పట్టిపల్లి కోటేశ్వర్ రెడ్డి 69వ జన్మదిన వేడుకలు



హైదరాబాద్, మేజర్న్యూస్ దివ ంగత వట్టిపల్లి కోటేశ్వర రెడ్డి 69 వ జన్మదిన సందర్భంగా సీతాఫల్మండిలోని ఆయన విగ్రహానికి విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, అమరావతి విద్యా సంస్థల నిర్వాహకులు ఘనంగా పుష్పాలంకరణ చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపా ధ్యాయులు, ప్రధానోపా ధ్యాయులు,శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వెంకట్రెడ్డిలు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో బోనాల పండుగ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో బంగారు మైసమ్మ తల్లి కి ఆసుపత్రి సిబ్బంది ఘనంగా బోనాలు చెల్లించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమని కొనియాడారు. ప్రతి ఏటా ఆసుపత్రిలో ఘనంగా వైద్యులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో బోనాలు చెల్లించడం గొప్ప సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సాధన, ఇతర వైద్యులు, టీఎన్జీవో నేతలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లైబ్రరీలో బోనాలు!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సిటీసెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లిలో మంగళవారం శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి బోనాల వేడుకలు నిర్వహించారు. నగర గ్రంథాలయ సంస్థ పరిధిలోని అన్ని గ్రంథాలయాల నుండి ఉద్యోగులు, మహిళాఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఈ పండుగలో పాల్గొన్నారు.మాజీ ఎంపీ ఎం.అంజన్కుమార్ యాదవ్ ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

# బిజెఎంసి ఆనంద్ ఎన్ క్లేవ్‌ని ఆదర్శంగా తీసుకోండి

▸▸ మంచినీటి సమస్యను పరిష్కరించుకోండి నాగుల నరేందర్ ▸▸ ఒక్క ఆలోచనతో నీటి సమస్య పరిష్కారంఆనంద్ ఎన్ క్లేవ్‌లో వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని నీటి సమస్యను పరిష్కరించుకున్నారు

గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 22) ఈ రోజుల్లో ప్రతి ప్రాంతంలో మంచినీటి సమస్య నే.ఏ ప్రాంతంలో అయినా మీ ఏరి యాలో కొల్లాయి నీరు వస్తుందా? బోరు లో నీరు ఉందా ఎండి పోయిందా? మీకు మున్సిపల్ వాటర్ రావడం లేదా అయితేరోడ్ల పైన ధర్నాలు చెయ్యడం ప్రభుత్వం పై నిందలు వెయ్యడం. ఎవరు కూడా తమ ప్రాంతంలోని నీటి సమస్యను తామే పరిష్కరించుకోవచ్చని ఆలోచించారా?అలాంటి వారందరికీ ఆదర్శంగా నిలుస్తూ తమ ప్రాంతంలోని నీటి సమస్యను తామే పరిష్కరించుకోవచ్చు అని చేసి చూపించిన వ్యక్తి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల నరేందర్.ఆయన ఒక్క ఆలోచనతో వారు నివసించే ప్రాంతాన్ని సశ్యామలంగా మార్చుకున్నారు. ప్రతి ఇంటితోపాటు రోడ్డు మధ్యలో కూడా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతి వర్షపు నీటిని వడిసిపట్టి మంచినీటి సమస్యకు చెక్ పెట్టారు. ఈ సందర్భంగా నాగుల నరేందర్ మాట్లాడుతూఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం వలన 90% వరకు నీటి సమస్యను పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు.ముఖ్యంగా మూడు ప్రధాన సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు.1 లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా కాపాడుకోవచ్చు2. వర్షపు నీటిని డ్రైనేజ్ లో వదలడం వలన అవి పొంగిపొర్లి డ్రైనేజీ వ్యవస్థ చెడిపోతున్నాయి. డ్రైనేజ్ లు పొంగిపొర్లకుండా కాపాడుకోవచ్చు 3. మన నీటిని మనమే వాడుకోవచ్చుతాము నివసించే ప్రాంతంలో వీధి లోని అందరం సమిష్టిగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని మంచినీటి సమస్యకు పరిష్కారం చేసి చూపించామని అన్నారు.ఇదే కాకుండా ప్రతి ఇంటి బోర్ లను వెయ్యకుండా తాము నివసించే వీధి మొత్తానికి రెండే బోర్లను వేయించుకున్నాము. దీని ద్వారా తమకు లక్షల రూపాయల డబ్బులు ఖర్చు మిగల డంతో పాటు విద్యుత్ వాడకం ను కూడా చాలావరకు తగ్గిందని చెప్పారు. ఇలా చేయడం వలన ఎన్నో సంవత్సరాల నుండి మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న తమ ప్రాంతాన్ని అందరం కలిసి నీటి సమస్య కు ముగింపు పలికామని వ్యాఖ్యానించారు. ఇలా ప్రతి ఒక్క ప్రాంతంలో నివసించే వారందరూ సమిష్టిగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటుకు ప్రభుత్వం కూడా సహకారం అందించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో రోడ్డుకి మధ్యలో ప్రభుత్వం ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం వల్ల రోడ్లపై నీరు నిలవకుండా చేసుకోవచ్చని సూచించారు.

## ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం చేయూత

**దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు**

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 22): ఆడపిల్లల పెళ్లి చేసిన ప్రతి తల్లిదండ్రులకు ప్రభుత్వం చేయూత నందించెందుకే అర్హులైన అందరికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వస్తాయని బాలపూర్ తాసిల్దార్ ఇందిరాదేవి అన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రెండు కార్పొరేషన్ల్, ఒక మున్సిపాలిటీల్లో (బడంగ్ పేట్,మీర్ పేట్, జల్ పల్లి) అర్హులైన 78 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఇందిరా దేవి, డిప్యూటీ తాసిల్దార్ మణిపాల్ రెడ్డి లు హాజరై వారి చేతుల మీదగా అర్హులందరికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఇందిరా దేవి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం చేయూత నందించేందుకే ఈ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వస్తాయని తెలిపారు.